



19వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

గురువారం 13 నవంబర్ 2025 పేజీలు 8


### శేరిలింగంపల్లి నియోజకవర్గంను

# అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తా...



## పిఏసి చైర్మన్ అరెకపూడి గాంధీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ స్వామి వివేకానంద విగ్రహం నుండి సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు రూ. 70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపట్టబోయే సర్వీస్ రోడ్డు నిర్మాణం పనులను జిహెచ్ఎంసి ఆధికారులతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పరిశీలించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం శేరిలింగంపల్లి నియోజకవర్గం కాలనీల అభివృద్దే ధ్యేయంగా ప్రజల సౌకర్యార్థం జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి సర్వీస్ రోడ్డు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలియచేసారు. నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్డు నిర్మాణం పనులలో వేగం పెంచాలని, కాలనీ వాసులకు ఉపశమనం లభిస్తుందన్నారు. మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తానని గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో, మంత్రివర్యులు శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని తెలిపారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అగ్రభాగాన నిలబెడుతామని తెలిపారు.

పనుల్లో జాప్యం లేకుండా త్వరితగతినపనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనీ గారు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ గోవర్ధన్ , ఎఈ నిఖిల్, నాయకులు సంజీవ రెడ్డి , నాయినేనీ చంద్రకాంత్ రావు, కాపూరి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్దే ధ్యేయం

**ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రతీ ఒక్కరికీ అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామని తెలిపారు.


# వయో వృద్ధుల క్రీడలను విజయవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**



సిటీబ్యూరో,మేజర్న్యూస్: జిల్లాలో నిర్వహించనున్న వయో వృద్ధుల క్రీడలు,సాంస్కృతిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదినుంచి 19వ తేదివరకు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలు,క్రీడలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వృద్ధాశ్రమాల్లో వృద్ధులకు సాంస్కృతిక కార్యక్రమాలు,పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. ఈనెల 19వ తేదివరకు నిర్వహించే కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 19వ తేదిన రవీంధ్ర భారతిలో చేపట్టనున్నట్లు,ఈ కార్యక్రమంలో వయో వృద్ధులందరు తప్పకుండా పాల్గొనాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వయో వృద్ధుల శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, కమిటీ సభ్యులు సత్యనారాయణరాజు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భక్తి, మంగళ శోభ!!



ముషీరాబాద్,మేజర్న్యూస్ : వేదపఠనం(శ్రీబ్రామరి విజయశంకర వేదపాఠశాల), మహాశివలింగానికి అభిషేకం, గోపూజ, సూర్యగాయత్రిబృందం భక్తిగీతాలు, బాసర మహాసరస్వతీ పూజ, కోల్‌కతా కాళీమాతకు కుంకమార్చన, వరంగల్ భద్రకాళీ కళ్యాణం,డోకిపర్రు శ్రీవెంకటేశ్వర కళ్యాణం, శ్రీపురం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి బృందావన మహామండలేశ్వర్ శ్రీభాస్కరానందజీ మహారాజ్,మహాదేవునికి అష్టోత్తర శత పంచహారతులు, పల్లకీలపై వరంగల్, డోకిపర్రు ఉత్సవమూర్తుల ఊరేగింపు, భక్తులచే సామూహిక కార్తీక దీపారాధన, లింగోద్భవం,సప్తహారతి, మహానీరాజనం...ఇలా పలు వేడుకలు వైభవంగా జరిగాయి కోటిదీపోత్సవంలో! ఉత్సాహాన్ని ,భక్తిని రేపే భక్తిగీతాలు, సంగీత వాద్యాల సమ్మోహన శబ్దాలు, జనాల వద్దకు వచ్చే ఉత్సవమూర్తుల ఊరేగింపు, భక్తిబృందాల కోలాటం..నృత్యాలు, ప్రాగణమంతా సెట్టింగ్‌పై వెలిగే దీపకాంతులు, ప్రాంగణమంతా మోగే చప్పట్లు, కోటిన మస్కారాలు కనువిందు చేస్తున్నాయి. చిన్నాపెద్దా కుటుంబసభ్యులతో, పండుగ దుస్తులతో అలంకరించుకుని భక్తులు పెద్ద సంఖ్యలో కోటిదీపోత్సవాలకు హాజరవుతున్నారు 5గం.లనుండి రాత్రి 10.30వరకు ఈ వేడుకను ఓపిగ్గా 5గంటలకు పైగా కూర్చుని భక్తులు వీక్షిస్తున్నారు.కేవలం చూడటమే గాక దీపారాధనలో ప్రత్యక్షంగా పాల్గొనడం, కళ్యాణశోభితమైన వేడుకలో భక్తితరంగాలు మన దేహాలను తాకడం కోటిదీపోత్సవ వీక్షణ ఫలితంగా చెప్పవచ్చు.భారీ సెట్టింగ్‌ల మధ్య, కనులపండువగా జరుగుతున్న ఈ వేడుకలను నగర వాసులు ఆనందంగా తిలకించారు. ఎన్టీఆర్ స్టేడియంలో పరిసరాలు, స్టేడియం ప్రాగణం వేలాందిమంది భక్తుల పాదముద్రలతో, పండుగ మంగళ శోభతో , శివయ్య పాటతో, పలు దేవీదేవతల స్తోత్రాలతో తరించిపోయిందని చెప్పవచ్చు!!

# భారత నృత్య సంప్రదాయాలు సాంస్కృతిక వైభవానికి ప్రతీకలు







రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : భారతదేశంలో ఉద్భవించిన నృత్య సంప్రదాయాలు మన దేశ ఆధ్యాత్మిక సంపదకు ప్రతిరూపాలని తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు పేర్కొన్నారు. ఈ వారసత్వాన్ని కేవలం కళారూపంగా కాకుండా, మన సంస్కృతి, ఆధ్యాత్మికతకు ఆధారంగా సంరక్షించడం సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యత అని తెలిపారు . తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అఖిల భారత సంప్రదాయ నృత్య సాంస్కృతిక ఉత్సవం 2025 తారా ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సాంకె రాజేష్ నిర్వహణలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వకుళాభరణం కృష్ణమోహన్ రావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతీయ నృత్యాలు మన చరిత్ర, భక్తి, భావవ్యక్తీకరణల సమ్మేళమన్నారు . యువత సంప్రదాయాలను నేర్చుకొని కొనసాగిస్తే, దేశ సాంస్కృతిక ఐక్యత మరింత బలపడుతుందన్నారు. ప్రముఖ సినీనటుడు, మిమిక్రీ ఆర్టిస్ట్ శివా రెడ్డి మాట్లాడుతూ ..నృత్యం అనేది మాటలకు అతీతమైన వ్యక్తీకరణ. ఇది మన సాంస్కృతిక మూలాలను ప్రతిబింబించే శక్తివంతమైన మాధ్యమన్నారు. సంస్కృతిక సంస్థలు యువ కళాకారులకు తమ ప్రతిభను ప్రపంచానికి చూపించే గొప్ప అవకాశాలు అందిస్తున్నాయన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నృత్య కళాకారులు, నృత్య గురువులు, కళా సేవకులకు“నాట్య కిన్నెరా పురస్కారాలు” అందజేశారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన భరతనాట్యం, కుచిపూడి, ఒడిశీ, కథక్, మోహినియాటం వంటి భారతీయ నృత్య రూపాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. నృత్య ప్రదర్శనల లావణ్యం, అభినయ నైపుణ్యం, సంగీత సమన్వయం ప్రేక్షకులను ఆకర్షించాయి. కార్యక్రమంలో ప్రసిద్ధ నృత్య గురువు శ్రీమతి ప్రసన్న, ప్రముఖ సినీ గాయకుడు శ్రీ ప్రణయ్ కుమార్ తాడి తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో మూడు రోజుల ఎగ్జిబిషన్ ప్రారంభం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తపాలా స్టాంపులు, నాణేలు, పేపర్స్ కరెన్సీ వంటి పురాతన వస్తువుల మూడు రోజుల ప్రదర్శనకు భాగ్యనగరం సిద్ధమవుతుందని ది హైదరాబాద్ ఫిలా టెలిక్ అండ్ హాబీస్ సొసైటీ కార్యదర్శి సాగి శ్రీనివాస్ రాజు తెలిపారు. ఈనెల 14 నుండి 16వరకు రెడ్ హిల్స్ లోని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్ (ఎఫ్టీసీసీఐ)లో ‘హైపెక్స్- 2025’ పేరిట నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు బుధవారం హైదర్ గూడ లోని ఎన్ఎస్ఎస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ ఎగ్జిబిషన్ లో వివిధ రాష్ట్రాలకు చెందిన 60 స్టాళ్ళు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ పోస్ట్ మాస్టర్ హైదరాబాద్ జీపీఓ వీణా కుమారి హాజరై ప్రదర్శన ను ప్రారంభిస్తారని వెల్లడించారు. పాఠశాలలు, ఇతర సంస్థలలో ప్రదర్శనలు, సదస్సులు, కార్యశాలలు నిర్వహించడం వారసత్వ సంపద గొప్పతనాన్ని తెలుపునున్నట్లు వివరించారు . పాత నాణేలు, నోట్లు కొంటామని సోషల్ మీడియా వేదికగా కొంత మంది మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. వాటితో తమ సంస్థ కు ఎలాంటి సంబంధం లేదని పేర్కొన్నారు. ఉచిత ప్రవేశము ఉంటుందని, అందరూ వీక్షించి ఈ ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ జాయింట్ సెక్రటరీ ఎస్. శ్రీకాంత్, మేనేజింగ్ కమిటీ సభ్యులు సంతోష్ రెడ్డి, రాధాకృష్ణ, దీపక్ కుమార్ సేథియా తదితరులు పాల్గొన్నారు.

# పురుషుల ఆరోగ్యానికి ఏఐఎన్‌యూ పెద్దపీట

▶▶ అంతర్జాతీయ పురుషుల దినోత్సవం సందర్భంగా కొత్త వెల్‌నెస్ ప్రోగ్రామ్

▶▶ వంధ్యత్వం ముందు, చికిత్సకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యుల సూచన




హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ప్రతియేటా నవంబర్ 19న నిర్వహిస్తారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ %డ% యూరాలజీ (ఏఐఎన్‌యూ), బంజారాహిల్స్ శాఖలో పురుషుల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ.. పురుషుల సమగ్ర వెల్‌నెస్ ప్రోగ్రాంను ప్రారంభించింది. ఇందులో భాగంగా పురుషుల్లో పెరుగుతున్న వంధ్యత్వం (సంతానరాహిత్యం), లైంగిక పటుత్వం లోపించడం లాంటి సమస్యలపై ప్రధానంగా దృష్టిసారించారు. పురుషులు తరచుగా నిర్లక్ష్యం చేసే ఆరోగ్యపరమైన అంశం విషయంలో వారికి ప్రాధాన్యం ఇవ్వడం, అవసరమైన సమయంలో వైద్యసహాయం పొందే ధైర్యాన్ని వారిలో పెంపొందిచి, సరైన సమయానికి వాటిని పరిష్కరించుకునేలా చేయడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. ప్రత్యేకంగా పురుషులు తమ ఆరోగ్య సమస్యలను త్వరగా గుర్తించి చికిత్స పొందాలని, ఈ అంశాలపై ఉన్న నిశ్శబ్దాన్ని, అపోహల ను అధిగమించాలని ఏఐఎన్‌యూ వైద్యులు ప్రోత్సహిస్తున్నారు. వీటి గురించి బహిరంగంగా మాట్లాడడం, అపోహలను తొలగించుకోవడం, ఈ సమస్యలు మరింత ముదిరేవరకు వేచిచూడకుండా సరైన సమయానికి తగిన వైద్య సలహాలు పొందే విషయంలో పురుషులకు తగిన మద్దతు లభించేలా చూడడం దీని లక్ష్యం.

హైదరాబాద్‌లో పురుషుల వంధ్యత్వం పెరుగుతోంది. ప్రస్తుతం పురుషులు, మహిళలు ఇద్దరిలోనూ లైంగిక, జనన సంబంధిత సమస్యలు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. మొత్తం వంధ్యత్వం కేసులలో 30% నుంచి 50% వరకు పురుషుల కారణాలే ఉంటున్నాయి. ఇవి కేవలం వారివల్ల కావచ్చు, లేదా మహిళల వల్ల ఉండే కారణాలతో కలిపి కావచ్చు. గత కొన్నేళ్లలో తెలంగాణలో వంధ్యత్వం కేసులు 15-20% పెరిగాయి. దీనికి ప్రధాన కారణాలు.. ఒత్తిడితో కూడిన జీవన విధానం, నిద్రలేమి, ఊబకాయం, పర్యావరణ ప్రభావాలు, వీర్య నాణ్యత తగ్గడం.

పురుషుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రత్యేక ప్యాకేజిలో ఆండ్రాలజిస్టు పరీక్షలతో పాటు హార్మోన్ ప్రొఫైలింగ్, ప్రోస్టేట్ స్క్రీనింగ్, జీవనశైలి అంచనా, వీర్యపరీక్ష ఉంటాయి. ఏవైనా సమస్యలుంటే త్వరగా గుర్తించి, పునరుత్పాదక, లైంగిక ఆరోగ్య సమస్యలను నయం చేసుకోవడం దీని లక్ష్యం. స్క్రీనింగ్ ప్రోగ్రాంలో ఆండ్రాలజిస్టు కన్సల్టేషన్, టెస్టోస్టిరాన్, మధుమేహం స్థాయి, మెటబాలిక్ ఆరోగ్య పరిస్థితులను తెలుసుకోవడానికి కొన్ని రక్తపరీక్షలు చేస్తారు. వీటన్నింటికీ లైంగిక, సంతానోత్పత్తి ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం ఉంటుంది. అవి.. హెచ్‌బీఏ1సీ, లిపిడ్ ప్రొఫైల్, టీఎస్‌హెచ్. వీటితో పాటు స్క్రోటల్ అల్ట్రాసౌండ్, సెమన్ ఎనాలిసిస్ పరీక్షలు కూడా చేస్తారు.

ఈ కార్యక్రమం ద్వారా హైదరాబాద్‌లోని పురుషులు తమ పునరుత్పాదక, లైంగిక ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేలా ప్రోత్సహిస్తారు. ముందుగా పరీక్షలు చేయించుకుని, సమయానికి చికిత్స పొందేలా చూస్తారు. పురుషుల ఫెర్టిలిటీ, టెస్టోస్టిరాన్ తగ్గుదల, లైంగిక ఆరోగ్య సమస్యల్లాంటి వాటికి చికిత్సల కోసమే ఈ ప్రోగ్రాం రూపొందించారు. ఈ సందర్భంగా ఏఐఎన్‌యూ బంజారాహిల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, చీఫ్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ పూర్ణచంద్రారెడ్డి మాట్లాడుతూ “మానసిక ఒత్తిడి, సిగ్గు, సమయం లేమి వంటి కారణాల వల్ల పురుషులు తమ వ్యక్తిగత ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేస్తారు. ఈ వెల్‌నెస్ ప్రోగ్రాం ద్వారా, ముందస్తు చికిత్సల గురించి అవగాహన పెంచి, పురుషులు తమ సమగ్ర ఆరోగ్యం, పునరుత్పాదక ఆరోగ్యంపై తగిన చర్యలు తీసుకోవాలన్నదే ఏఐఎన్‌యూ లక్ష్యం” అని చెప్పారు.

# జాగృతి అభ్యుదయ సంఘం సేవలను అభినందించిన ఆర్.ఎస్.ఎస్ జాతీయ సహ పర్యావరణ ప్రముఖ్ రాకేష్ జైన్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃరాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అఖిల భారతీయ సహ పర్యావరణ ప్రముఖ్ రాకేష్‌జైన్ హైదరాబాద్ సందర్శన సందర్భంగా బుధవారం మొదటి ముద్ద తినుబండారాల తయారీ యూనిట్‌లో జరిగిన సమావేశంలో జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ పర్యావర న పరిరక్షణకు చేస్తున్న నిస్వార్ధ సేవలను, విలువలతో కూడిన వ్యాపారాన్ని రాకే ష్ జైన్ కొనియాడారు. శ్రీనివాస్ తమ సంస్థలో ఇంట్లో తాను పాటిస్తున్నదే సమాజ హితం కోరి బయటికి ప్రచారం చేస్తున్నారన్నారు. నీటిని, మట్టిని, ప్రతి చెట్టును కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, ప్రకృతిని విపరీతంగా ధ్వంసం చేయడంతోనే ఉత్తరాఖండ్, కేరళలో ఎన్నడూ చూడని విపత్తులు సంభవించాయని పర్యావరణాన్ని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని రాకేష్ జైన్ గుర్తు చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల భూమాత కాకా వికలమవుతుందని, నగరాల్లో చెత్త వేసే ప్రాంతం కొండల్లా పేరుకుపోతున్నాయని దీనికి కారణం చెత్త సేకరణలో ప్లాస్టిక్ కలిసి పోవడం వల్లనేనని ఉద్ఘాటించారు. ప్లాస్టిక్ కవర్లను పారవేయకుండా ప్లాస్టిక్ సీసాల్లో నింపటం వల్ల దాన్ని కొంత తగ్గించవచ్చని, ప్లాస్టిక్ ని భూమిపై వేయనని ప్రతి ఒక్కరు ప్రతిన చేయాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించుకోవాలని, దాని ద్వారా ప్రకృతిలోని ప్రతి ప్రాణికి మేలు జరుగుతుందన్నారు. జాగృతి అభ్యుదయ సంఘం ప్రతినిధులు రాకేష్ జైన్ ను, వచ్చిన సభ్యులను చేనేత శాలు వాతో, బట్ట సంచులతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్. ఎస్.ఎస్ ప్రతినిధులు యం. దత్తాత్రేయ, భాస్కర్, పర్యావరణ సామాజిక కార్యకర్త గోపాల్ దాస్ రాము, చిత్తలూరి వేణు, యాదా రామలింగేశ్వర్‌రావు, పద్మజ, డాక్టర్ విజయ్‌కుమార్, రవీందర్‌రెడ్డి, నర్సింహులు, కోటేశ్వర్‌రావు, రామ కృష్ణ, శివరాం, భరత్, రమేష్, రామచంద్రరావు, రాజేష్, నితిన్ పాల్గొన్నారు.

# ఎస్. సి. ఆర్ ఇరిసెట్ యొక్క సి.ఓ.ఈ - ఐ.ఐ.టి హైదరాబాద్ మధ్య అవగాహన ఒప్పందం

హైదరాబాద్, మేజర్ న్యూస్ : కవచ్ వ్యవస్థ నిర్మాణాన్ని ప్రామాణికం చేయడానికి దక్షిణ మధ్య రైల్వే, ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ టెలికమ్యూనికేషన్స్ యొక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం.దక్షిణ మధ్య రైల్వే (ఎస్. సి. ఆర్ ), ఇండియన్ రైల్వేస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సిగ్నల్ ఇంజనీరింగ్ అండ్ కమ్యూనికేషన్స్(ఇరిసెట్) యొక్క సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్(సి.ఓ.ఈ) , ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐ.ఐ.టి) హైదరాబాద్ మధ్య ఒక అవగాహన ఒప్పందం (ఎం.ఓ.యూ)పై సంతకం చేయబడింది.ఈ అవగాహన ఒప్పందంపై దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ సిగ్నల్ మరియు టెలికాం ఇంజనీర్ పి.వి మురళీ కృష్ణబీ ఐ.ఐ.టి హైదరాబాద్ డైరెక్టర్ బి. ఎస్ మూర్తి సమక్షంలో దక్షిణ మధ్య రైల్వే చీఫ్ సిగ్నల్, టెలికాం ఇంజనీర్ (ప్రాజెక్ట్స్/కోఆర్డినేషన్) తేజ్ ప్రకాష్ అగర్వాల్ %డ% సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (సిగ్నల్ డెవలప్‌మెంట్) ఐ.ఐ.టి హైదరాబాద్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి. నరహరి శాస్త్రి సంతకాలు చేశారు.ఈ అవగాహన ఒప్పందం యొక్క ప్రాథమిక లక్ష్యం భారతీయ రైల్వేల స్వదేశీ ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఎ. టి. పి) వ్యవస్థ కవచ్ వ్యవస్థ కోసం మాడ్యులర్ హార్డ్‌వేర్ స్థాయిలో ఇంటర్‌ఆపరేబిలిటీని అభివృద్ధి చేయడం. ఈ చొరవ హార్డ్‌వేర్ ఇంటర్‌ఫేస్‌లను ప్రామాణీకరించడం , ఇన్‌పుట్ / అవుట్‌పుట్ మాడ్యూల్స్, ఆర్. ఎఫ్. మాడ్యూల్స్, కమ్యూనికేషన్ ఇంటర్‌ఫేస్‌లు, ప్రాసెసింగ్ యూనిట్‌లతో సహా కవాచ్ వ్యవస్థ యొక్క




వివిధ ఫంక్షనల్ మాడ్యూళ్ల మధ్య ప్లగ్-అండ్-ప్లే అనుకూలతను ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకుంది - అసలు పరికరాల తయారీదారు (ఓ.ఈ.ఎం)తో సంబంధం ఈ సాంకేతిక పురోగతి కవాచ్ పర్యావరణ వ్యవస్థలో నిర్వహణ, అప్‌గ్రేడబిలిటీ మరియు బహుళ-విక్రేతల వశ్యతను గణనీయంగా పెంచుతుంది, భారతీయ రైల్వే నెట్‌వర్క్ అంతటా స్కేలబుల్, సమర్థవంతమైన అమలుకు మార్గం సుగమం చేస్తుంది.ఈ లక్ష్యాన్ని సాధించడానికి, దక్షిణ మధ్య రైల్వే , సి.ఓ.ఈ /ఇరిసెట్లు ఐ.ఐ.టి హైదరాబాద్ తో భాగస్వామ్యం ఏర్పరచుకున్నాయి. ఎంబెడెడ్ సిస్టమ్స్, సైబర్-ఫిజికల్ సిస్టమ్స్, కమ్యూనికేషన్ ప్రోటోకాల్స్, సిస్టమ్-లెవల్ హార్డ్‌వేర్ ఇంటిగ్రేషన్‌లో ఇన్‌స్టిట్యూట్ యొక్క నైపుణ్యాన్ని ఉపయోగించు కుంటాయి. ఈ ఒప్పందం కింద, ఐ.ఐ.టి హైదరాబాద్ ప్రామాణిక కవచ్ సిస్టమ్ ఆర్కిటెక్చర్ యొక్క పూర్తి కార్యాచరణ మరియు పరస్పర చర్యను ప్రదర్శించే ఒక నమూనాను అభివృద్ధి చేస్తుంది.



## జిల్లా ఉద్యోగినులకోసం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరించిన టిఎన్‌జివోస్ రాష్ట్ర నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః టిఎన్‌జివోస్ హైదరాబాద్ జిల్లా నేతలు విక్రమ్‌కుమార్,కురాడి శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ ఉద్యోగినులకోసం గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ అవగాహన సదస్సు పోస్టర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీలు ప్రత్యేకంగా జిల్లా నేతలతోకల్సి పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమంకోసం టిఎన్‌జివో యూనియన్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వంటి వ్యాధిని నివారించదగిన వ్యాధులపై మహిళా ఉద్యోగులకు అవగాహన కల్పించడం ఆనేది ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తొలిమెట్టు అని వారు చెప్పారు. మహిళా ఉద్యోగులు తమ పని ఒత్తిడిలో వ్యక్తిగత ఆరోగ్యాన్ని,స్క్రీనింగ్ పరీక్షలను నిర్లక్ష్యం చేయవద్దని,గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ ప్రారంభ దశలో గుర్తించడంద్వారా పూర్తిగా నయం చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు కె.ఆర్.రాజ్‌కుమార్, ఖాలీద్, శంకర్, వైదిక్,శ్రీధర్,ముఖీం ఖురేషితోపాటు వివిధ శాఖల యూనిట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ పొలిటికల్ ఫ్రంట్ గ్రేటర్ అధ్యక్షులుగా గండోళ్ళ దామోదర్ గౌడ్



హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ బీసీ పొలిటికల్ ఫ్రంట్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులుగా గండోళ్ళ దామోదర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం దామోదర్ గౌడ్ కు ఫ్రంట్ చైర్మన్ బాలగోని బాల్ రాజ్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం బాల్ రాజ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఫ్రంట్ పటిష్టానికి, నియమ, నిబంధనలు, లక్ష్యాలు, బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక చైతన్యానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## శ్రీ రామ్‌నగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃబిఎన్‌రెడ్డినగర్ పరిదిలోని శ్రీ రామ్‌నగర్ కాలనీలో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కాలనీలో పర్యటించారు. కాలనీలో నూతన రోడ్లు, కరెంటు స్థంభాలు, వీధి దీపాలు, కొంత మేర భూగర్భ డ్రైనేజీ పనుల కొరకు నిధులు మంజూరు చే యించాలని ఈ సందర్భంగా కాలనీ వాసులు కార్పోరేటర్‌ను కోరారు. కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిచే విధంగా తగు చర్యలు తీసుకుంటానని కార్పోరేటర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిహెచ్‌ఎమ్‌సి ఇంజనీరింగ్ విభాగం ఏఈ కార్తీక్, విద్యుత్ ఏఈ శివకుమార్, కాలనీ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దామోదర్‌రెడ్డి, ట్రెజరర్ రవీందర్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకట్‌రెడ్డి, నాగమణి, ప్రసాద్, భూపతిరెడ్డి, సలహదారులు పుష్పాల్‌రెడ్డి, హనుమంత్‌రెడ్డి, శేఖర్, కృష్ణారెడ్డి, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి కె. విష్ణువర్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హై కోర్టు కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

### వరద నీటి కాలువ నిర్మాణానికి సంబందించి లెవల్స్ పరిశీలన



వనస్థలిపురం,మేజర్ న్యూస్‌ఃహయత్‌నగర్ డివిజన్ పరిధిలోని హై కోర్ట్ కాలనీలో వరద నీటి పైప్ లైన్ నిర్మాణ పనుల కోసం లెవెల్స్ , మార్గాన్ని బుధవారం కార్పోరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి సంబందిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వర్షాకాలంలో కాలనీలో నీటి ముంపు సమస్యలు తలెత్తుతున్న నేపధ్యంలో వాటికి శాశ్వత పరిష్కారం కోసం వరద నీటి కాలువ నిర్మాణాన్ని ప్రాధాన్యతతో ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు సకాలంలో నాణ్యతతో పూర్తయ్యేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రాజెక్టు పూర్తయిన తరువాత కాలనీలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కార్పోరేటర్ తెలిపారు. ఈ పరిశీలనలో ఇఇ రమేష్‌బాబు, డిఇ దామోదర్‌రావు, ఎఇ హేమునాయక్, వర్క్ ఇన్స్‌పెక్టర్ సురేష్, కాలనీ అధ్యక్షులు బాదం శ్రీనివాస్, సుబద్రనగర్ కాలనీ అధ్యక్షులు లక్ష్మణస్వామి, బిజెపి డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవందచారి, నాయకులు శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## "పడవా వచ్చిందే పిల్ల..పండుగ వచ్చిందే" పాటల విభావరి19న!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ఃవ్యవస్థాపక అధ్యక్షులు కళాబంధు కొప్పరపు వెంకటరావు(సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ ,రిటైర్డ్ డీఎం) -శ్రీనటరాజ గాన కళావేదిక సినీసంగీత విభావరిని త్యాగరాయగానసభలో నిర్వహిస్తున్నారు. ఈనెల 19న బుధవారం సా. 4గం.ల నుండి నగరంలో ప్రముఖ గాయనీ గాయకులతో పాటల విభావరి ఉంటుందని తెలిపారు. 22మంది గాయనీగాయకులతో పాటల విభావరి నిర్వహిస్తున్నారు. ఈమేరకు కొప్పరపు ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. సంగీత గురువు శారద ,భువన రాధారాణి,బీబీకే మారతీరావు,ఆర్.రామ్మూర్తి, సుమిత్రి,వెంకరమణ, ఎస్.అనురాధ, మధు, రఘునాథశర్మ, జి.రామకృష్ణ,మోహన్‌రావు, జవహర్,కరణం శ్రీనివాస్ , మారతి, అనిత, మంజుల, వనజ,సోనిప్రియ,-తదితరులు పాటలను ఆలపిస్తారు. కళావీఎస్ జనార్థనమూర్తి(గానసభ అధ్యక్షుడు),డా.మల్లెపూల వెంకటరమణ (సమాజసేవకుడు),శేషసాయి(బీజేపీ),ప్రసాదరావు బీఎస్ఎన్ఎల్, వంశీకృష్ణ (బీజేపీ)-అతిథులుగా హాజరవుతున్నారు. "ఎడవా వచ్చిందే పిల్ల.పండుగ వచ్చిందే " శీర్షికన ఈ వేడుక ఉంటుందని కొప్పరపు తెలిపారు. తెలుగు పాటలతో పాటు హిందీసినీగీతాలను గాయనీ గాయకులు ఆలపిస్తారని తెలిపారు.

## అరుంధతినగర్ బస్తీలో చెత్త తొలగింపు..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః అరుంధతినగర్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు జీహెచ్ఎంసీ సిబ్బంది. 15రోజులుగా చెత్తపేరుకుపోయిందని గాంధీనగర్ కార్పొరేటర్ పావని పేర్కొన్నారు. నూతన సీవరేజ్ పైప్‌లైన్ ఏర్పాట్లు,రోడ్డు తవ్వకాల వల్ల చెత్త తొలగింపు సాధ్యం కాలేదని , ప్రతిరోజూ చెత్త తొలగిస్తామని జీహెచ్ఎంసీ సిబ్బంది తెలిపారు!

## గ్లెండేల్ విద్యార్థుల వినూత్న సేవా కార్యక్రమం - పెద్దల కోసం సైబర్ సేఫ్టీ అవగాహన



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : నేషనల్ ఎడ్యుకేషన్ డే సందర్భంగా హైదరాబాద్‌లోని గ్లెండేల్ అకాడమీ విద్యార్థులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చారు. సీనియర్ సిటిజన్ల కోసం "సైబర్ సేఫ్టీ చేయాల్సినవి, చేయకూడనివి" అనే అంశంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 7వ తరగతి విద్యార్థులు ఆరోహి సింగ్, వరుణికా సింగ్, రిషా కేడియా సమర్థంగా నిర్వహించారు. పెద్దల కోసం ఆన్‌లైన్‌లో సురక్షితంగా ఉండే పద్ధతులను సులభంగా, ఆసక్తికరంగా వివరించారు. ఫేక్ కాల్స్, ఫిషింగ్ లింకులు, ఆన్‌లైన్ మోసాలు, ఐడెంటిటీ దొంగతనం వంటి సమస్యలను ప్రాక్టికల్ ఉదాహరణలతో వివరిస్తూ, వాటిని నివారించే చిట్కాలను పంచుకున్నారు. మొత్తం 13 మంది సీనియర్ పౌరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు తమ స్వీయ అనుభవాలను చెప్పుకోగా, విద్యార్థులు వాటిని గమనించి సాంకేతిక పరిజ్ఞానం ఎలా జాగ్రత్తగా వినియోగించాలో అవగాహన కల్పించారు. గ్లెండేల్ ఇంటర్నేషనల్ స్కూల్స్ డైరెక్టర్ మిను సలోజా మాట్లాడుతూ..."నిజమైన విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాదు. విద్యార్థులు సమాజానికి సేవ చేయడం ద్వారానే విద్యా విలువ ప్రతిఫలిస్తుంది. మా విద్యార్థులు చూపిన ఈ ప్రయత్నం గ్లెండేల్ సమగ్ర విద్యా తత్వానికి అద్దం పడింది. ఇతరులను జ్ఞానంతో శక్తివంతం చేయడం నేర్చుకునే అత్యున్నత రూపం," అని పేర్కొన్నారు. పాల్గొన్న సీనియర్ సిటిజన్ నీలం సేథీ మాట్లాడుతూ "ఈ విద్యార్థులు సైబర్ సేఫ్టీ అంశాన్ని ఎంతో సరళంగా, అర్థమయ్యేలా వివరించారు. వారి మాటల్లో స్పష్టత, గౌరవం, సహనం కనిపించాయి. ఈ సెషన్ మాకు కొత్త ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది. నేర్చుకోవడం వయసుతో సంబంధం లేదని వారు నిరూపించారు," అని అభినందించారు. విద్యార్థులు మాట్లాడుతూ "సైబర్ సేఫ్టీపై మేము నేర్చుకున్న విషయాలను పెద్దవారితో పంచుకోవడం గర్వకారణం. వారు కూడా తమ జీవిత అనుభవాలను మాతో పంచుకోవడం మాకు ప్రేరణనిచ్చింది." చర్చలతో, ప్రశ్నోత్తరాలతో సాగిన ఈ కార్యక్రమం గ్లెండేల్ అకాడమీ విద్యా విధానానికి ప్రతిబింబంగా నిలిచింది. అనుభవాధారిత బోధన, సామాజిక సేవ, కరుణ, బాధ్యత ఇవే గ్లెండేల్ లక్ష్యాల సారాంశం. గ్లెండేల్ అకాడమీ విద్యార్థులలో జ్ఞానంతో పాటు మానవ విలువలను నాటుతున్న సమగ్ర విద్యా వేదిక.

**NOTICE TO SHOW CAUSE (General Form)**
**IN THE COURT OF THE III ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT COURTS COMPLEX, L. B. NAGAR**
I.A.No.520 of 2025
IN
O. S. No.1779 of 2005
Between:
Smt. T. Rajani
…Petitioner/Petitioner/Plaintiff
AND
B. Pushpamma and others
...Respondents/Respondents/Defendants
To
The Bhagyaagar Coop. Credit Society Ltd., Represented by the Chairman, Sri. B. Rakesh Kumar, Office at H.No.17-1-376/8/1/H, Santosh Nagar Housing Board Colony, Saidabad, Hyderabad, Telangana-500059.…Respondent No.8/ Defendant No.8

WHEREAS the above named Petitioner has made an application to this Court to permit the petitioner to amend the cause title of the plaint in O.S.No.1779 of 2005 on the file of this Court under Order VI Rule 17 read with Section 151 of Civil Procedure Code, 1908.

You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 27th day of November, 2025 at 10-30 O'Clock in the forenoon to Show Cause of against the Application, failing which the said Application will be heard and determined ex-parte.

(BY order of the Court passed on 16-10-2025)
**G. VENUGOAL REDDY**
Advocate,
H.No.8-1/45, Plot No.45, Nava Durga Nagar Colony, Phase-2, Road No.3, Ismailkhanguda Village, Ghatkesar Mandal, Pocharam Municipality, Medchal-Malkajgiri District, Telangana - 501 302.
Cell No.9848089521, 9640187722, 9848089521

**NNOTICE TO SHOW CAUSE (General Form)**
**IN THE COURT OF THE III ADDITIONAL SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT COURTS COMPLEX, L. B. NAGAR**
I.A.No.519 of 2025
IN
O. S. No.1778 of 2005
Between:
Smt. T. Rajani
…Petitioner/Petitioner/Plaintiff
AND
B. Pushpamma and others
...Respondents/Respondents/Defendants
To
The Bhagyaagar Coop. Credit Society Ltd., Represented by the Chairman, Sri. B. Rakesh Kumar, Office at H.No.17-1-376/8/1/H, Santosh Nagar Housing Board Colony, Saidabad, Hyderabad, Telangana-500059 …Respondent No.8/ Defendant No.8

WHEREAS the above named Petitioner has made an application to this Court to permit the petitioner to amend the cause title of the plaint in O.S.No.1778 of 2005 on the file of this Court under Order VI Rule 17 read with Section 151 of Civil Procedure Code, 1908.

You are hereby wanted to appear in this court in person or by a pleader duly instructed on the 27th day of November, 2025 at 10-30 O'Clock in the forenoon to Show Cause of against the Application, failing which the said Application will be heard and determined ex-parte.

(BY order of the Court passed on 16-10-2025)
**G. VENUGOAL REDDY**
Advocate,
H.No.8-1/45, Plot No.45, Nava Durga Nagar Colony, Phase-2, Road No.3, Ismailkhanguda Village, Ghatkesar Mandal, Pocharam Municipality, Medchal-Malkajgiri District, Telangana - 501 302.
Cell No.9848089521, 9640187722, 9848089521

**IN THE COURT OF THE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM VI ADDITIONAL JUDICIAL MAGISTARTE OF FIRST CLASS MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: LBNAGAR**
O.S.No. I174 OF 2025
BETWEEN:
1.Rangavajhula (Narumanchi) Geetha Mahalaxmi, w/o late R.V.Panduranga Sarma, Aged 54 years, Occ: House wife R/o. Plot NO.76A, H.No.2-3-322 Sri Sainagar, Road No 4, Nagole Post. Hyderabad 500068 (AADHAR NO.9275 1183 0476) 2. Rangavajhula Sribharadwaj, S/o late Panduranga Sarma. Aged 35 years, Occ: Private Employee R/o. Plot NO.76A, H.No.2-3-322, Sri Sainagar, Road No.4, Nagole Post, Hyderabad 500068 (AADHAR NO. 6833 3581 3382) 3. P.SriVedavalli, W/o P.N.Raghuram, D/o. late R.V.Panduranga Sarma Aged 38 years, Occ: Private Employee, R/o. No.67, 1st Cross, Banjara Orchards, Banjara Layout. Near Banjara Bakery, Horamavu, Bangalore, South Bengaluru, Karnataka 560043 (AADHAR NO. 2797 8830 5577 ...Plaintiffs
AND
1. The Tahsildar, Uppal Mandal. Medchal Malkajigiri District
2. ALL CONCERNED ...Defendants
To
All Concerned Defendant No.2

Whereas the plaintiffs have instituted the above suit to declare them as only surviving legal heirs of late Sri Rangavazhula Venkata Panduranga Sarma who died intestate on 01.06.2025.

You are hereby summoned to appear in this court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to suit or who shall be accompanied by some person able to answer all such questions on 18th day of November, 2025. at 10.30 am. in the forenoon to answer claim and further you are hereby directed to file on that day a written statement of your defense and to produce on said day all documents in your possession or power upon which you base your defence.

Take notice that in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence as ex-parte.

(BY ORDER OF THE COURT)
Place: Hyderabad
Date: 25-10-2025
**N.V.ANANTHA KRISHNA,**
Advocate. Plot No.80. Sri Sainagar. Road No.4, Nagole Post. Hyderabad 500068,

# ఇంటర్ స్కూల్స్ కబడ్డీ పోటీలలో ఛాంపియన్స్‌గా కాకతీయ పాఠశాల విద్యార్థులు

### అభినందించి సత్కరించిన పాఠశాల యాజమాన్యం






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః తెలంగాణ స్టేట్ 6వ ఇంటర్ స్కూల్స్ కబడ్డీ గర్ల్స్ – బాయ్స్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలు షాహిద్ భగత్ సింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగాయి. నగరంలోని 4 పాఠశాలల విద్యార్థులు కబడ్డీ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో ఎల్బీనగర్ మన్సూరాబాద్ లోని కాకతీయ స్కూల్ బ్రాంచ్ విద్యార్థులు అండర్ 12 విభాగంలో బాయ్స్ అండ్ గర్ల్స్ అండర్ 14 విభాగంలో బాలికలు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి ప్రథమ బహుమతులను గెలుచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన క్రీడాకారులను పాఠశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు ఆసక్తిగల రంగాలను గుర్తించి ఆ దిశగా ప్రోత్సహిస్తున్నామన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించేలా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. కబడ్డీ పోటీలలో మూడు విభాగాలలో మొదటి స్థానంలో నిలిపిన పాఠశాల పి.ఈ.టి అరుణ్‌కుమార్ కృషి గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రవిచారి, బి. వెంకట్, జి. రాధా, పాఠశాల ప్రిన్సిపాల్ పరిమళ తదితరులు పాల్గొన్నారు.

# నాటకాలకు పూర్వ వైభవం తీసుకురావాలి

### రిటైర్డ్ ఐఎఎస్ ఎల్.వి. సుబ్రహ్మణ్యం








రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 12 : నాటకాలకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ ఐఎఎస్ అధికారి ఎల్.వి. సుబ్రహ్మణ్యం అన్నారు. కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ ఆధ్వర్యంలో సూరవరం ప్రతాపరెడ్డి విశ్వవిద్యాలయంలో ఎన్ టి ఆర్ కళా మందిరంలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న నాటికోత్సవాలను మూడవరోజు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్ వి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. అంతరించిపోతున్న నాటకాలను కిన్నెర సంస్థ ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత డి. విజయభాస్కర్, బొప్పన నరసింహారావు, కిన్నెర కార్యదర్శి మద్దాలి రఘురాం తదితరు పాల్గొన్నారు. సభకు ముందు వై.కె. నాటక కళాపరిషత్ సౌజన్యంతో పరమాత్ముని క్రియేషన్స్, హైదరాబాద్ నిర్వహణలో పరమాత్ముని శివరాం రచన, దర్శకత్వంలో "ఎక్కడో... ఏదో" నాటిక సిరి మువ్వ కల్చరల్స్, హైదరాబాద్ నిర్వహణలో మంజునాథ రచన, దర్శకత్వంలో " గేమ్" నాటికలు ప్రదర్శించారు.

# అందెశ్రీకి హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఘన నివాళి



హైదరాబాద్ మేజిన్ న్యూస్ (సిటీ ప్రతినిధి): హైదరాబాద్ బుక్ ఫెయిర్ వారి ఆధ్వర్యంలో మంగళవారం నాడు ప్రముఖ కవి అందెశ్రీ కి బుక్ ఫెయిర్ కమిటీ ఘన నివాళులర్పించారు.

హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ సెక్రెటరీ వాసు , వైస్ ప్రెసిడెంట్ శోభన్ , ట్రెజరర్ నారాయణరెడ్డి అలాగే కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ కవి, గేయ రచయిత, తెలంగాణ ఉద్యమ గాయకుడు అందెశ్రీ (64) కన్నుమూయడం బాధాకరమన్నారు. వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో 1961 జులై 18న జన్మించిన ఆయన చిన్నతనం నుంచే కష్టాలను అనుభవించారని, ఏ విధమైన సాహితీ నేపథ్యం లేకుండానే తనలోని అపారమైన ప్రతిభతో అగ్రశ్రేణి కవుల్లో ఒకరిగా ఎదిగారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆయన రాసిన పాటల్లో తెలంగాణ గ్రామీణ జీవితం, యాస, సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తాయన్నారు. అందెశ్రీ కేవలం కవిగానే కాక, తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారని కీర్తించారు. ఆయన తన పాటలతో, కవిత్వంతో తెలంగాణ ఉద్యమానికి నూతనోత్తేజాన్ని ఇచ్చారని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ గొంతుక, తెలంగాణ రాష్ట్ర గీత రచయిత ఎవరంటే అందెశ్రీ అని ప్రతి ఒక్కరికీ తెలిసేలా కీర్తిచాటుకున్నావారి మృతి భవిష్యత్తు తరానికి కూడా తీరని లోటు అని వారు పేర్కొన్నారు.

# శివకేశవులకు ప్రీతికరం మాసం

### కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



కొంపల్లి మేజర్ న్యూస్ : శివకేశవులకు ప్రీతికరం మాసం కార్తీక మాసమని కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ అన్నారు. కార్తీక మాసం సందర్భంగా శ్రీ శైలంలోని శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని ఓల్డ్ బోయిన్పల్లి కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివకేశవులకు ప్రీతికరమైనది కార్తికమాసం అని, ఏటా దీపావళి మరుసటి రోజు నుంచి ప్రారంభమయ్యే ఈ మాసంలో నెల రోజులపాటు ప్రజలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారని అన్నారు. ఈ మాసం ఈశ్వరారాధనకు చాలా ముఖ్యమైనదని అన్నారు. ఆ శివయ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంజయ్య యాదవ్ కర్రె జంగయ్య మోహన్ శర్మ, మోహన్, మన్నె వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లోకి ప్రముఖ తైవాన్ ఉత్పత్తులు




అమీర్ పేట, మేజర్ న్యూస్: తైవాన్ ఎక్సలెన్స్ సంస్థ తమ దేశంలోని ప్రముఖ ఉత్పత్తులను భారత మార్కెట్లోకి విడుదల చేసింది. తైవాన్ ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఈ ఉత్పత్తులు మార్కెట్లోకి విడుదలయ్యాయి. ఈ విషయమై తైవాన్ ఎక్సలెన్స్ ప్రతినిధులు మాట్లాడుతూ లుఫ్టీకీ, వింక్సుర్, కొట్టాయ్ ఉత్పత్తులు ప్రముఖ తైవాన్ బ్రాండ్ లుగా పేర్కొన్నారు. జీవనశైలి, ఆహార పానియాలు,ఇంటి అలంకరణకు సంబంధించిన ఉత్పత్తులని తెలియజేశారు. భారత మార్కెట్లో తమ ఉత్పత్తుల ఉనికిని మరింత బలోపేతం చేసుకోవడంలో భాగంగా వాటిని తీసుకొచ్చామన్నారు. ఆరోగ్యకరమైన గాలి శుద్ధి అయినా,అధునాతన వైన్ టెక్నాలజీ, తెలివైన అలంకరణ పరిష్కారాలు కలిగిన ఈ ఉత్పత్తులు ప్రీమియం జీవనశైలి కోరుకునే భారతీయ వినియోగదారులకు కోరికలను తీరుస్తాయన్నారు.ప్రీమియం డిజైన్లు, స్మార్ట్ లివింగ్ పరిష్కారాలు,పర్యావరణ అనుకూల ఉత్పత్తులకు భారత్ లో ఉన్న డిమాండ్ మేరకు భారతీయ వినియోగదారులకు వీటిని అందుబాటులోకి తెచ్చామన్నారు.తైవానీస్ బ్రాండ్ లకు బలమైన వేదిక లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

# ఇండియా క్రికెట్ జట్టుకి హైదరాబాద్ కుర్రోడు




హిమాయత్‌నగర్ , మేజర్ న్యూస్ : హైదరాబాద్ నుండి యువ క్రికెటర్ అండర్ 19 ఇండియా టీంలోకి ఎంట్రీ ఇచ్చాడు. నాంపల్లి మల్లెపల్లికి చెందిన మహమ్మద్ మాలిక్ ను బీసీసీఐ అండర్ 19 ఏ టీమ్ లో అవకాశం కల్పించింది. ఇటీవల బిసిసిఐ నిర్వహించిన అండర్ 19 వినూ మాంకడ్ ట్రోఫీలో హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ మాలిక్ టాప్ వికెట్ టెకర్ గా నిలవడంతో ఈ అవకాశం దక్కింది. దీనితో అతని తండ్రి మహ్మద్ అబ్దుల్ సుబాన్ ఆధ్వర్యంలో లక్డికపుల్ లో మ్యాగ్నెట్ ఇన్ఫ్రా సంస్థ కార్యాలయంలోని సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి సంబరాలు చేశారు. ఇండియన్ పాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ ప్రేరణతో ప్రాక్టీస్ చేసి, అండర్ 19 టీమ్ కు సెలెక్ట్ అయినట్లు మహమ్మద్ మాలిక్ తెలిపారు. ఈ నెల 17న బెంగళూరు వేదికగా ఆఫ్ఘనిస్తాన్ తో జరగనున్న సిరీస్ లో పాల్గొననున్నట్లు మాలిక్ అన్నారు. భవిష్యత్తులో ఇండియన్ టీమ్ కు ప్రాతినిధ్యం వహించడం తన డ్రీమ్ అన్నారు. ఆ దిశగా తాను మెరుగైన ప్రదర్శన ఇస్తానని మాలిక్ స్పష్టం చేశారు. తాను కూడా క్రికెటర్ నేనని ఇండియా టీంకి ఆడాలనే కోరిక తన కొడుకు ద్వారా నెరవేరిందని తండ్రి మామ దబ్బుల్ సుభాన్ తెలిపారు. తాను కూడా క్రికెటర్ నేనని, ఇండియా టీంకి ఆడాలనే కోరిక తన కొడుకు ద్వారా నెరవేరిందని తండ్రి మహమ్మద్ అబ్దుల్ సుభాన్ తెలిపారు.

# ఆసరా పెన్షన్ బకాయిలు తక్షణమే చెల్లించి ఆదుకోవాలి

## - ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :పేదలకు గౌరవ ప్రదమైన భద్రతతో కూడిన జీవితాన్ని గడపడానికి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన "ఆసరా" పెన్షన్ ల బకాయిలు తక్షణమే చెల్లించి లబ్దిదారులైన వయోవృద్ధులు,ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు, ఆరోగ్యం క్షిణించిన వారిని ఆదుకోవాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేసారు. హైదరాబాద్, లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆప్ రాష్ట్ర నాయకులూ బుర్ర రాము గౌడ్ తో కలసి డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ "ఆసరా" పెన్షన్లు రెండు వేలరూపాయల నుండి నాలుగు వేల రూపాయలకు,దివ్యాంగులకు నాలుగు వేల రూపాయలను నుండి ఆరు వేలరూపాయలకు పెంచుతామని కాంగ్రెస్ పార్టీ మెనిపెస్టోలో చేసిన వాగ్దానం ఇంతవరకు అతీగతీ లేకపోవడం అన్యాయమన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలలో పింఛన్ బకాయిల కోసం వృద్ధులు, దివ్యంగులు ఎదురుచూపులు చూస్తున్నారని, పెంచిన పింఛన్ లు ఎప్పుడు వస్తాయని అన్ని బ్యాంకుల చుట్టూ తిరుగుతుండడం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సిగ్గుచేటని విమర్శించారు. వృద్దాప్యంలో ,నిస్సహయ స్థితి లో ఉన్న "ఆసరా" పెన్షన్ దారుల పరిస్థితి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం అర్థం చేసుకొని, మానవీయ దృక్పథం తో సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు. లేనిపక్షంలో వయోవృద్ధులు, దివ్యంగులతో ఆమ్ ఆద్మీ పార్టీ త్వరలో ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం "ఆసరా" పెన్షన్ల సమస్యలు పరిష్కారమయ్యేంతవరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పోరాటాలు నిర్వహిస్తామని డాక్టర్ దిడ్డి సుధాకర్ తెలిపారు.

# సుందరయ్య పార్క్ ఆహ్లాదకర వాతావరణంను కాపాడాలి..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని వాకర్స్ క్లబ్ అఫ్ హైదరాబాద్ సెంట్రల్ పేరుతో ఉన్న సంస్థ దెబ్బతీస్తోందని, వెంటనే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ జోక్యం చేసుకుని పార్కుకు వచ్చే వాకర్స్ కు మంచి వాతావరణాన్ని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సుందరయ్య పార్క్ వాకర్సు కోరారు. వాకర్స్ సభ్యులు వెంకటకృష్ణ (బబ్లు), రాజేంద్రప్రసాద్ గౌడ్ ,కాసాని ఆనంద్, మన్నె దామోదర్ రెడ్డి , కిషన్ రావు, వెంకటస్వామి గౌడ్, రాయపాటి రవి బుధవారం జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ డాక్టర్ రవికిరణ్ ను కలిసి సుందరయ్య పార్కులో క్లబ్ కార్యకలాపాలను అరికట్టి మంచి వాతావరణాన్ని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ పార్కులో కొంతమంది వాకర్స్ క్లబ్ పేరుతో రాజకీయాలు చేస్తూ ఆహ్లాదకరమైనటువంటి వాతావరణమును దెబ్బతీస్తున్నారని, దీంట్లో గ్రూపు రాజకీయాలు, ప్రాంతీయ తత్వాన్ని రెచ్చగొడుతూ పార్క్ కు వచ్చే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని , ఫలితంగా నిత్యం పార్క్ కు వచ్చే వారు ఇక్కడి రాజకీయాలను చూసి రావడానికి ఇష్టపడడం లేదన్నారు. పార్కులో ఏ మాత్రం సంబంధం లేని కార్యక్రమాలను వాకర్స్ క్లబ్ వారు ఇక్కడినుండే కొనసాగిస్తున్నారని, క్లబ్ సమావేశాలను సుందరయ్య పార్కులో నిర్వహించడంతో పార్కు సుందరీకరణ దెబ్బతింటోందని పరిసర ప్రాంతాలు పాడవుతున్నాయన్నారు. జి.హెచ్.ఎం.సి. అధికారులు స్పం దించి పార్కులో మంచి వాతావరణం కలుగజేసే విధంగా తగిన చర్యలు తీసు కోవాలని, క్లబ్ కు సంబంధించిన పార్కులో ఉన్న గదిని కూడా స్వాధీనం చేసు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రఫీ అహ్మద్, ఆర్. జయదేవ్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జరిగిన కార్తీక వన భోజనాలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ మ్యారేజ్ బ్యూరో మీడియేటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక వన భోజనాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని రకరకాల రుచుల సమ్మేళనాన్ని వనభోజన కార్యక్రమంలో ఆహా అనే విధంగా వంటకాలని తీసుకుని వచ్చి తమ సభ్యులందరికి అందించారు. అలాగే మహాత్మా గాంధీ శాంతి పురస్కార్ అవార్డు గ్రహీత కాశమోని శ్యామ్ రావ్ ముదిరాజ్ కు తమ సభ్యుడుగా ఉండడం చాలా గర్వకారణంగా ఉందని చిరు సత్కారంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ నాలుగు సంవత్సరాల నుండి వివిధ కార్యక్రమాలు ఎప్పుడూ నిర్వహిస్తూ ఉంటామని మొదట తొమ్మిది మందితో మొదలై 600 మంది కావడం కూడా చాలా గర్వకారణంగా ఉందని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు గవిని ప్రకాష్ రెడ్డి, ఇన్చార్జి ఏషాలా ఈశ్వర్ నేత, మహిళ ఇన్చార్జ్ స్వప్న, కోశాధికారి వెంకటేష్ గౌడ్, గౌరవ అధ్యక్షులు ఐల రవీందర్ గౌడ్, బెజ్జంకి సుజాత, వర్కింగ్ ప్రెసిడెంట్ మధుసూదన్ గౌడ్, కల్చరర్స్ చైర్మన్ మహేశ్వరి గౌడ్, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కాశ మోని శ్యామ్ రావ్ ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి గంగపుత్ర, మరియు మహిళలు, సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని శు భోదయ కాలనీ లో రాహుల్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి వారి మహా పడిపూజ మహొత్సవ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీ కొండా విజయ్ కుమార్, అయ్యప్ప స్వాములు, భక్తులతో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



# ప్రపంచ మహిళల కబడ్డీ వరల్డ్ కప్ అంపైర్స్‌గా తెలంగాణ టెక్నికల్ అఫీసియల్స్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః ఈనెల 17 వ తేదీ నుండి 24వ తేదీ వరకు బంగ్లాదేశ్ లోని ఢాకాలో జరగనున్న 2వ కబడ్డీ మహిళల ప్రపంచ కప్ పోటీలకు తెలంగాణకు చెందిన ఇద్దరు న్యాయ నిర్ణేతలుగా ఎన్నికయ్యారు. ఇంటర్నేషనల్ టెక్నికల్ అఫీసియల్ బి. అనిల్‌కుమార్, ఇంటర్నేషన్ ప్రో కబడ్డీ టెక్నికల్ అఫీసియల్ వి. శ్రీను లను ఎంపిక చేసినట్లు అంతర్జాతీయ కబడ్డీ సమాఖ్య (ఐకెఎఫ్ ) అధ్యక్షుడు, జనరల్ సెక్రటరీ , అమెచ్యూర్ కబడ్డీ సమాఖ్య ఆఫ్ ఇండియా ( ఎకెఎఫ్ఐ ) అధ్యక్షుడు, కార్యదర్శి లు ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో జరిగే కబడ్డీ వరల్డ్ కప్ కి భారత దేశం నుంచి తెలంగాణ అఫీసియల్స్ ఎన్నిక కావడం తెలంగాణకే గర్వకారణం అని తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేష్, కార్యదర్శి యం. మహేందర్‌రెడ్డిలు తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, జగదీష్ యాదవ్ లు తెలంగాణ కబడ్డీ సంఘం (టికెఎ ) తెలంగాణ కబడ్డీ సంఘం అండ్ కబడ్డీ క్రీడాకారులు ఈ ఎన్నికపై సంతోషం వ్యక్తం చేశారు.

# ఏరియా ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం వితరణ



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃస్వర్గీయ దరావత్ నిఖిల్ పుట్టిన రోజును పురస్కరంచుకొని అతని తల్లిదండ్రులు దరావత్ భాస్కర్ – సంధ్యలు బుధవారం వనస్థలిపురంలోని ఏరియా ఆసుపత్రిలో రోగులకు అల్పాహారం అందజేశారు. బాబు పుట్టిన రోజు సందర్భంగా రోగులకు అల్పాహారం అందజేయడం మానసిక సంతృప్తినిస్తుందని ఈ సందర్భంగా వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శైలం, విజేందర్, యాదగిరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఇందిరా పార్క్ వద్ద బిసి ధర్మ పోరాట దీక్ష

**▶▶ బిసి నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థి, ఉద్యోగ, పంచదాయ ప్రతినిదులు సకాలంలో హాజరు కావాలన్న కౌలె జగన్నాదం**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిసిలకు 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా గురువారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్ నగరంలోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించతలపెట్టిన బిసి ధర్మ పోరాట దీక్ష కార్యక్రమానికి బిసి నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, విద్యార్థి, ఉద్యోగ జెఎసి నాయకులు, పంచదాయలు సకాలంలో హాజరు కావాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం తెలిపారు. ఈ దీక్షా కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్, కో ఆర్డినేటర్ బుజ్జి కృష్ణ, బిసి కుల సంఘాల జెఎసి చైర్మన్ కుందారం గణేష్ చారి తదితరులు పాల్గొంటారని, బిసిల న్యాయమైన హక్కుల సాధన కోసం జరిగే పోరాటంలో బిసిలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జగన్నాదం విజ్ఞప్తి చేశారు.

# నేషనల్ బాండీ ఛాంపియన్ షిప్‌లో సత్తా !!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : హిమాద్రి ఐస్ స్కేటింగ్ రింక్, డెహ్రాడూన్ ఉత్తరాఖండ్‌లో 7వ నేషనల్ బాండీ ఛాంపియన్ షిప్ 2024 నిర్వహించారు బాండీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఈనెల 8 మరియు 9న నిర్వహించింది. 35టీమ్స్ పాల్గొన్నాయి ఈ పోటీల్లో.మహ్మద్ నజీరుద్దీన్ నేతృత్వంలోని తెలంగాణ టీం పలు విజయాలను నమోదు చేసుకుంది.ఓవరాల్ సెకండ్ రన్నరప్ ఈ తెలంగాణటీం నిలిచింది.అండర్19 గోల్డ్‌మెడల్, అండర్17 గోల్డ్‌మెడల్, అండర్ 14 సిల్వర్ మెడల్ అండర్ 12 క్యాటగిరిలో బ్రాంజ్, అండర్ 10బోయ్స్ గోల్డ్‌మెడల్ సాధించారు.రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ మాస్టర్ లక్ష్మీ ఈ వివరాలను ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

### సన్న వడ్లకు 500 రూపాయల

# బోనస్ రైతులకు వెంటనే చెల్లించాలి

## మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విఠల్




**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ వెంటనే చెల్లించాలని మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్ పేర్కొన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సన్న వడ్లు పండిస్తే 500 రూపాయలు బోనస్ చెల్లిస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రెండు పంటలు పండించిన వారికి 500 బోనస్ చెల్లించలేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం రవి సీజన్లో పండించిన పంటలకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు సన్నబడ్లకు 500 రూపాయల బోనస్ను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏమీ లేదని పేర్కొన్నారు.. ప్రస్తుతం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఇబ్బందులు పడుతున్నారని.. తేమశాతం పేరుతో అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని రైతులు పండించిన పంటను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేయాలని ఆయన పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం మండల అధ్యక్షుడు బొగుడాల కృష్ణ.. మండల బిజెపి నాయకులు పాల్గొన్నారు..

# బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే





**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన బక్కన్న గారి లాల గౌడ్,కరెంట్ షాక్ తో మృతి చెందడం జరిగింది.ఇట్టి విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, బుధవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ బోడపట్ల మల్లేశం తండ్రి బుడపట్ల ఎర్ర మల్లయ్య80అనారోగ్యంతో మరణించగా మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, అంత్యక్రియలో పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండలఅధ్యక్షులు పరిపాటి సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బిజ్జాసంపత్,మాజీ సొసైటీ చైర్మన్ కిష్టారెడ్డి,మాజీ కోఆప్షన్ సభ్యులు గౌస్, అబ్దుల్ అజీజ్, వెంకట స్వామి గౌడ్, ఉమామహేశ్వర్,నగేష్, అస్సుద్దిన్,శ్రీనివాస్,రాజు, అంజయ్య,నరేందర్ నాయక్,సుభాష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



# మిషన్ భగీరథ పైప్ లైన్ ను తొలగించాలి.....

**మద్దూరు/మేజర్ న్యూస్.....**

తమ ఇంటి మధ్యలో నుండి వేసిన మిషన్ భగీరథ పైపులైన్ ను తొలగించాలని మద్దూరు మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన నాగిళ్ల అఖిల అనే మహిళ అధికారులకు విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ తమ కాలి ప్లాట్ లో నుంచి గ్రామానికి వెళ్లే మిషన్ భగీరథ పైపులైను వేశారని తెలిపారు. 2023లో సదర్ ప్లాట్ లో ఇంటి నిర్మాణాన్ని చేపట్టిన సమయంలో పైపులైను తొలగించాలని కోరిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. దీంతో చేసేదేమీ లేక పైప్ లైన్ ఉండగానే ఇంటి నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పైపులైన్ లీకేజీ ఏర్పడడమే కాకుండా తమ ఇంటికి పైప్ లైన్ ఆటంకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పైప్ లైన్ తొలగించాలని మిషన్ భగీరథ అధికారులకు పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని వాపోయారు. పైపులైన్ అధికారులు తొలగించకపోతే దానిని తానే తొలగిస్తానని హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్లైన్ తొలగించి తన ఇంటి ముందు నుంచి పైపు లైన్ నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు.

## బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**




బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అల్లాదుర్గం సిడిపిఓ పద్మలత అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని ఐకెపి కార్యాలయం లో బాలల పరిరక్షణ బాల్య వివాహాలపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాలు చేయడం వల్ల ఏర్పడి అనర్థాలను అంగన్వాడి టీచర్లు.. సిబ్బంది గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు.. బడి ఈడు పిల్లందరూ బడిలోని ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.. మెదక్ జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చేందుకు అందరి పాత్ర తప్పనిసరిగా ఉంటుందని ఆమె పేర్కొన్నారు.. అంగన్వాడి కేంద్రాలలో అందుతున్న పౌష్టిక ఆహారాన్ని గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు సద్వినిగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్. ఎంపీడీవో షాకీర్ అలీ. ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. మండల వైద్యాధికారి షర్ఫోద్దిన్.. జిల్లా బాలల సంరక్షణ అధికారి నాగరాజు.. ఐసిడిఎస్ సిబ్బంది పుష్పలత. శ్రీశైల. ఆ గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శులు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు..




## గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు టీకాలు..

**రామాయంపేట మేజర్ న్యూస్**

నిజాంపేటమండల పరిధిలోని నస్కల్ ఆరోగ్య కేంద్రంలో బుధవారం గర్భిణీ స్త్రీలకు,పుట్టిన 5 ఏళ్ల లోపు గల పిల్లలకు టీకాలు వేయడం జరుగుతుందని ఏఎన్ఎంరేణుక,గౌరీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో గర్భిణీ స్త్రీలకు పుట్టిన పిల్లలకు ప్రతి బుధవారం టీకాలు వేస్తున్నామని చిన్నారులను బరువు గర్భిణీ స్త్రీలకు కావలసిన మందులను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సంతోష,పుష్ప,మమత,రేఖ, గర్భిణీ స్త్రీలకు తదితరులు ఉన్నారు.

## ప్రమదకరంగా సంపు

### పట్టించుకోని అధికారులు, ప్రతినిధులు

**రామాయంపేట మేజర్ న్యూస్**

ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఓ సంపు ప్రమదకరంగా తయారైంది. నిజాంపేట మండలం నస్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మన ఊరు మనబడి పథకం కింద పాఠశాల అభివృద్ధి కోసం పనులు చేపట్టి మధ్యలోనే నిలిపివేశారు. ఆ పనుల్లో భాగంగా పాఠశాల ఆవరణలో తీసిన సంపు ప్రమాదకరంగా తయారైంది. సంపుపై ఎలాంటి రక్షణ లేకపోవడంతో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. కాంట్రాక్టర్కు పలుమార్లు చెప్పిన ఏమి ఫలితం లేదు ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి రక్షణ ఏర్పాటు చేయాలని వేడుకుంటున్నారు.



# వోక్సెన్ , తెలంగాణ బాస్కెట్‌బాల్ సంఘం అవగాహన ఒప్పందం




ఖైరతాబాద్ మెజార్ న్యూస్: తెలంగాణలో బాస్కెట్‌బాల్ క్రీడాభివృద్ధికి నూతన దిశగా వోక్సెన్ స్పోర్ట్స్ అకాడమీ మరియు తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కలిసి అవగాహన ఒప్పందం పై సంతకాలు చేశాయి. 2025 సీజన్ కోసం ఈ భాగస్వామ్యం ద్వారా తెలంగాణ కాలేజ్ బాస్కెట్‌బాల్ లీగ్ అనే కళాశాల స్థాయి పోటీలను అధికారికంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ భాగస్వామ్యానికి వోక్సెన్ యూనివర్శిటీ ఉపాధ్యక్షుడు డా. రౌల్ విల్లామరిన్ రోడ్రిగ్జ్, స్పోర్ట్స్ హెడ్ విశాల్ కె., తెలంగాణ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్. శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎ. పృధ్వీశ్వర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్. శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ "వోక్సెన్ యూనివర్శిటీతో భాగస్వామ్యం తెలంగాణ బాస్కెట్‌బాల్ అభివృద్ధికి బలాన్నిస్తుంది. రాష్ట్ర యువ క్రీడాకారులకు ఆధునిక శిక్షణ, నైపుణ్యాభివృద్ధి, మరియు ప్రపంచస్థాయి అవకాశాలు లభిస్తాయి. తెలంగాణ కాలేజ్ లీగ్, తెలంగాణ బాస్కెట్‌బాల్ అకాడమీ రూపకల్పనతో ప్రతిభను వెలికి తీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే అవకాశం ఏర్పడుతుంది" అని తెలిపారు. డా. రౌల్ రోడ్రిగ్జ్ మాట్లాడుతూ "భారతదేశంలో బాస్కెట్‌బాల్‌కి అపారమైన సామర్థ్యం ఉంది. సరైన మార్గదర్శకత, సదుపాయాలు అందిస్తే యువ క్రీడాకారులు ప్రపంచస్థాయికి ఎదగగలరు. వోక్సెన్ అకాడమీ ద్వారా లీగ్‌లు, స్కాలర్‌షిప్‌లు, శిక్షణా కార్యక్రమాల ద్వారా విద్యా మరియు క్రీడా అవకాశాలు సమపాళ్లలో అందిస్తాము. తెలంగాణను దేశంలో బాస్కెట్‌బాల్ కేంద్రంగా తీర్చిదిద్దడం మా లక్ష్యం" అన్నారు. ఎ. పృధ్వీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ కోచింగ్ క్యాంప్‌గా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఇప్పుడు రాష్ట్రవ్యాప్త కాలేజ్ లీగ్‌గా మారింది. ప్రైవేట్ యూనివర్శిటీ మరియు రాష్ట్ర అసోసియేషన్ కలిసి యువ క్రీడాకారులకు ప్రొఫెషనల్ స్థాయి వేదికను అందించడం చారిత్రాత్మకం" అని పేర్కొన్నారు. టి సి బి ఎల్ లో పురుషులు, మహిళల విభాగాలుగా 5%ఇ%5 ఫార్మాట్‌లో పోటీలు నిర్వహిస్తారు. వోక్సెన్ యూనివర్శిటీ ప్రధాన హోస్ట్‌గా వ్యవహరించనుంది. రాష్ట్రంలోని వివిధ కళాశాలలు పాల్గొని, తుది ఫైనల్ హైదరాబాద్‌లోని వోక్సెన్ యూనివర్శిటీలో జరగనుంది. ఈ భాగస్వామ్యం ద్వారా రాష్ట్రంలో బాస్కెట్‌బాల్ క్రీడకు వ్యవస్థీకృత దిశ, విద్యా అవకాశాలతో కూడిన నూతన మార్గం సృష్టించబడనుంది. యువ క్రీడాకారుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించి తెలంగాణను దేశ బాస్కెట్‌బాల్ పటంలో నిలబెట్టేందుకు వోక్సెన్ అకాడమీ టీబీఏ లు కృషి చేయనున్నాయి.

## హైదరాబాద్‌లోకి అడుగుపెట్టిన 'ఊర్లో' - ది గ్రేట్ ఇండియన్ ఫ్యామిలీ టేబుల్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: భారతీయ ఆతిథ్య సౌజన్యాన్ని, కుటుంబ భావాన్ని, స్వచ్ఛమైన రుచులను ఒకే చోటకు తీసుకువచ్చే ప్రయత్నంగా 'ఊర్లో హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఇంకా కొంచెం తినండి అనే ఆప్యాయ ఆహ్వానం వెనుక ఉన్న భావమే ఆర్లో యొక్క ఆత్మ. ఇది కేవలం ఒక రెస్టారెంట్ కాదు ు కుటుంబం, స్నేహం, రుచి, కథలతో నిండిన ఒక అనుభవం.భారతీయ ఆతిథ్య స్ఫూర్తి . ఊర్లో స్థాపకులు తమ రెస్టారెంట్‌ను ఒక ఆత్మీయ, ఆహ్లాదకరమైన, హృదయపూర్వక వాతావరణంగా తీర్చిదిద్దారు. ప్రతి వంటకం వెనుక ఉన్న ఉద్దేశం ఒకటే ు "భోజనం ద్వారా మనుషులను కలపడం." ప్రతి భోజనం వెనుక ఉన్న అసలు భావం కలిసి తినటం, పంచుకోవటం. దేశంలోని ప్రాంతీయ వంటకాలతో సంస్కృతి, వైవిధ్యం, ఆత్మీయతను జరుపుకుంటుంది. ఇక్కడ ప్రతి ఒక్కరికి స్వాగతం ు ప్రేమతో, హృదయపూర్వకంగా. నిజమైన రుచిబీ సాధారణమైనదే అయినా ఆత్మతో నిండిన వంటకం. భారతీయ సంప్రదాయ వంట కళా పద్ధతులు, సహజ పదార్థాలు, నిజమైన నైపుణ్యం ప్రధానంగా నిలుస్తాయి. ప్రతీ రుచి తన మూల సుగంధాన్ని నిలబెట్టుకుంటుంది. ఉత్సాహభరిత రుచులు: రంగులు, సువాసనలు, మసాలాలు, ఉత్సాహం ు అన్నీ కలిసి భారతదేశపు హృదయ స్పందనను ప్రతిబింబిస్తాయి. ప్రతీ ముక్క ఒక పండుగలా, ప్రతీ డిష్ ఒక కథలా. ఊర్లో యొక్క ద్వంద్వ అనుభవం %-% మధ్యాహ్నం వేళల్లో ఊర్లో ఒక ఉత్సాహభరిత మెస్-స్టైల్ లంచ్ స్పేస్ గా మారుతుంది. పంజాబ్, రాజస్థాన్, బెంగాల్, అస్సాం ప్రాంతాల రుచులతో నిండిన తాజా భోజనం ఇక్కడ అందుబాటులో ఉంటుంది. త్వరిత సేవ, సంపూర్ణత, సండౌనర్స్ నుంచి ఆఫ్టర్ పార్టీల వరకు ఇక్కడ రాత్రి వాతావరణం ఉత్సాహంతో నిండిపోతుంది. కేబుల్ బ్రిడ్జ్, దుర్గం చెరువు దృశ్యాలు ఈ అనుభవాన్ని మరింత మాయాజాలంగా మారుస్తాయి. భారతీయతతో నిండిన ప్రతి రుచి- ఊర్లో లో ప్రతి వంటకం వెనుక ఒక భారతీయ కథ ఉంది. తేకా బాటిల్‌ల నుంచి పాన్ షాప్ సోడాల వరకు, ప్రతి డ్రింక్‌లోనూ, ప్రతి రుచిలోనూ ఒక నాస్టాల్జిక్ ఇండియన్ టచ్ కనిపిస్తుంది.

# ప్రీమియా అకాడమీకి 'ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్'లో జాతీయ గుర్తింపు

ఖైరతాబాద్ మెజార్ న్యూస్: హైదరాబాద్‌లోని ప్రముఖ అంతర్జాతీయ విద్యాసంస్థ ప్రీమియా అకాడమీ విద్యార్థి నాయకత్వం, నైపుణ్యాభివృద్ధి విభాగంలో దేశవ్యాప్తంగా అత్యున్నత స్థానం సాధించింది. ప్రముఖ విద్యా సంస్థ ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ 2025, 26లో ప్రీమియా అకాడమీ దేశవ్యాప్తంగా 4వ స్థానం, తెలంగాణ మరియు హైదరాబాద్‌లో టాప్ 3లో నిలిచింది. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్ దేశవ్యాప్తంగా విద్యా ప్రమాణాలను అంచనా వేసే విశ్వసనీయ సర్వే. దేశంలోని వేలాది పాఠశాలలను బోధన, విద్యార్థి నాయకత్వం, మానవ విలువల పెంపు, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక వినియోగం వంటి 14 ప్రధాన ప్రమాణాలపై పరిశీలించి ర్యాంకులు కేటాయిస్తారు. ప్రీమియా అకాడమీ ఈ ర్యాంకింగ్స్‌లో విద్యార్థి నాయకత్వం మరియు జీవన నైపుణ్యాల విభాగంలో అగ్రస్థానంలో నిలిచి, ఆధునిక విద్యా విధానాలకు ఒక కొత్త ప్రమాణాన్ని సృష్టించింది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, స్వతంత్ర ఆలోచన, సామాజిక బాధ్యతా భావం పెంపొందించే ప్రత్యేక కార్యక్రమాలు ఈ విజయంలో కీలకపాత్ర వహించాయి. ప్రీమియా అకాడమీ వ్యవస్థాపకురాలు మరియు మేనేజింగ్ డైరెక్టర్ సింధూరి రెడ్డి మాట్లాడుతూ "ఈ జాతీయ గుర్తింపు ప్రీమియా అకాడమీ స్ఫూర్తిదాయక దృష్టికి లభించిన గొప్ప గౌరవం. విద్య అంటే పుస్తకాలకే పరిమితం కాదు, వ్యక్తిత్వ వికాసానికి మార్గం కావాలి. ఈ గుర్తింపు మాకు మరింత ఉత్సాహం నింపుతోంది" అన్నారు. ప్రిన్సిపాల్ తృప్తి రావు మాట్లాడుతూ "మా అధ్యాపకుల అంకితభావం, విద్యార్థుల కృషి ఫలితమే ఈ అవార్డు. నాయకత్వం, జీవన



నైపుణ్యాలను పాఠ్యాంశంలో భాగం చేసి, భవిష్యత్ నాయకులను తీర్చిదిద్దుతున్నాం" అని పేర్కొన్నారు. విద్యా సలహాదారు రాహుల్ శర్మ మాట్లాడుతూ "ప్రీమియా విద్యార్థులు కేవలం పాఠశాల విద్య మాత్రమే కాకుండా, వాస్తవ జీవిత నైపుణ్యాలను నేర్చుకుంటున్నారు. ఇది సమాజ మార్పుకు దారితీసే విద్యా విధానం" అన్నారు. సీనియర్ టీచర్ కావ్య రెడ్డి తెలిపారు "ప్రతి విద్యార్థి తన ప్రతిభను చూపే వేదికగా ప్రీమియా నిలుస్తోంది. ఇది కేవలం విద్యా సంస్థ కాదు, విలువలతో కూడిన విద్యకు నిలువెత్తు నిదర్శనం" అని అన్నారు. ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా స్కూల్ ర్యాంకింగ్స్‌లో ప్రీమియా అకాడమీ స్థానం తెలంగాణ విద్యా రంగానికి గర్వకారణం!

# టీ హబ్‌లో హైదరాబాద్ ఇన్నోవేషన్ సమ్మిట్ 2025

### ఇండో యూరోపియన్ స్టార్టప్ సహకారంపై సమగ్ర చర్చ

సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఉన్నత విద్య, మేధో సంపత్తి, వాణిజ్యీకరణ ఇండో%-% యూరోపియన్ స్టార్టప్ సహకారం భవిష్యత్‌పై ఫస్ట్ జెన్%-% ఇండో యూరో సింక్రనైజేషన్ సంయుక్తంగా టీ హబ్ లో బుధవారం సదస్సు నిర్వహించారు. ఇన్నోవేషన్ సమ్మిట్ %-% 2025 పేరుతో నిర్వహించిన ఈ సదస్సులో విద్య, పరిశ్రమలు, ఆవిష్కరణ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఫస్ట్‌జెన్ వ్యవస్థాపకుడు, సీఈఓ ఫిలిప్ అస్మస్ మాట్లాడుతూ... హైదరాబాద్ ఇన్నోవేషన్ సమ్మిట్%-%2025లో ఇండో%-%యూరోపియన్ భాగస్వామ్యానికి కొత్త దిశ చూపనుందన్నారు. స్థిరమైన ఆవిష్కరణలు, అంతర్జాతీయ భాగస్వామ్యాల ప్రాధాన్యత గురించి ఆయన వివరించారు. "స్థిరమైన ఆవిష్కరణలు", "అంతర్జాతీయ సహకారం" ప్రాధాన్యతను ఆయన వెల్లడించారు. "ఇండియా%-%యూరప్ భాగస్వామ్యం కేవలం ఆర్థిక లాభాలకు మాత్రమే కాదు, జ్ఞాన మార్పిడి, మానవ వనరుల పరస్పర శిక్షణ, కొత్త సాంకేతిక ఆవిష్కరణలకు కూడా తోడ్పడుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఫస్ట్‌జెన్, ఐఈఎస్ సంయుక్తంగా సూపర్ 100 ఇన్నోవేటర్స్ విజయాలను ఇక్కడ ఘనంగా జరుపుకున్నారు. వివిధ విద్యాసంస్థల నుండి వచ్చిన నూతన ఆవిష్కరణల ప్రతిభను చాటిచెప్పిన వారిని గుర్తించి సత్కరించారు. స్టైర్డీ బీస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ బెర్ట్రం లోహ్‌ముల్లర్, ఏఐటిఎస్ అధ్యక్షుడు సి. అభిషేక్ రెడ్డి, అనురాగ్ యూనివర్సిటీ డైరెక్టర్ అనురాగ్ పల్లా, మలినేని గ్రూప్ ఆఫ్ కాలేజెస్ చైర్మన్ డా. మలినేని పెరుమాళ్లు తదితరులు ప్యానెల్ చర్చల్లో పాల్గొన్నారు. ఆవిష్కరణ ఆధారిత విద్యా విధానాలు, స్టార్టప్ ప్రాతిపదికన మాస్టర్స్ ప్రోగ్రామ్‌ల అమలుపై వీరు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విద్యా విధానంలో నూతన ఆవిష్కరణల ఆవశ్యకతపై సుదీర్ఘంగా చర్చించారు. మారుతున్న విద్యా విధానాలకు




అనుగుణంగా మేలుకువలతో కూడిన విద్యా విధాన ఆవశ్యకతను వివరించారు. దీనికితోడు కొత్త అంకురాల ఏర్పాటుతో రూపొందించి మాస్టర్ ప్రోగ్రాం గురించి సైతం మీరు చర్చించారు. ఆయా ప్రోగ్రాంలో అమలుపై వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. టి%-%హబ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ తలుకా ప్రత్యేకంగా మాట్లాడుతూ.. హైదరాబాదు భారతదేశ ఆవిష్కరణ రంగంలో వేగంగా ఎదుగుతున్న గ్లోబల్ హబ్‌గా నిలుస్తోందని తెలిపారు. టీ హబ్ ద్వారా ఎన్నో కొత్త ఆవిష్కరణలు వెలుగు చూస్తున్నాయన్నారు. ఎంతోమంది ప్రతిభావంతులకు ఇది సరికొత్త వేదికగా నిలుస్తుంది అన్నారు. దేశీయంగా అంతర్జాతీయంగా అనేక అవకాశాలను సృష్టించడంతోపాటు ఆర్థికంగా ఎదగడానికి సరికొత్త వేదికగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త భాగస్వామ్య విద్యాసంస్థలను ఆహ్వానించారు.

**IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE**
**CITY CIVIL COURTS COMPLEX**
**AT: HYDERABAD**
O.S. No. 4618 of 2025

Between:
Smt. Goron Deepika Alias Poludass Deepika, W/o. Goron Alexander, D/o. Poludass Venkatayya Alias Poludass Venkataiah, Permanent resident of H.No. 2-2-23/22/A, D D Colony, SBH Street, Bagh Amberpet, Hyderabad-500013, Telangana State .... Plaintiff

And

1. Smt. Poludass Anusuya Alias Poludass Ansuya Devi, W/o. Poludass Venkatayya Alias Poludass Venkataiah, R/o. H.No. 2-2-23/22/A, D D Colony, SBH Street, Bagh Amberpet,Hyderabad-500013, Telangana State. 2. The Tahsildar, Amberpet Mandal, Near Police Line, Amberpet, Hyderabad - 500013, Telangana State.
3. All concerned ...Defendants

NOTICE

To
1. Smt. Poludass Anusuya Alias Poludass Ansuya Devi, W/o. Poludass Venkatayya Alias Poludass Venkataiah, R/o. H.No. 2-2-23/22/A, D D Colony, SBH Street, Bagh Amberpet, Hyderabad-500013, Telangana State.
2. All concerned.

Please take notice that the plaintiff herein hadfiled the above suit for declaration to declare that the plaintiff and the defendant No.1 are the only surviving Class-I Legal Heirs of deceased Sri. Poludass Venkatayya Alias Poludass Venkataiah and the above suit stands posted to 09.12.2025. That the Hon'ble Court was pleased to directthe plaintiff to publish the notice uponthe defendant No.1i.e., You herein and also upon the defendant No.3.If you or anybody has got any interest or objection for declaring the plaintiff and the defendant No.1 are the only surviving Class-I Legal Heirs of deceased Sri. Poludass Venkatayya Alias Poludass Venkataiah, shall appear before the above Hon'ble Court on 09.12.2025. at 10.30 a.m., either in person or through an advocate, failing which the matter will be decided as per material available on record.

//BY ORDER//
Sd/-M/s. **G. Randeep Raj,** Advocate& Associates, Plot No.12, Sripuri Colony, Kakaguda, Karkhana, Secunderabad-500 015,Telangana State.Cell No. 97050 99599

**IN THE COURT OF THE V th JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT: HYDERABAD**
O.S. No. 4485 of 2025

Between:
Harinarayan Vyas & Others .....Plaintiffs
AND
All Concerned & Another .....Defendants

To,
All Concerned
Whereas the above named plaintiffs has instituted the above case to declare the plaintiffs herein as the legal heirs of Late Smt. Laxmi Vyas. Any person having any right, claim, title or interest of any nature whatsoever may appear in this court in person or by a pleader duly instructed on 28-11-2025 at 10:30 a.m. to answer the claim. Take notice that in default of the appearance on that day, the case will be heard and determined in absence.

//By Order of the Court//
M/s. **S.K.BANG & Co.**
SURESH KUMAR BANG
SANCHIT KUMAR BANG
SHOBIT KUMAR BANG
ABHISHEK BALDWA
NAVRATAN YADAV
RIDDHI DARAK
Advocates
Unit No.C-405 & 406,
4 th Floor, Upasana, Ahuja Estate,
4-1-970, Abids, Hyderabad.
Ph.9246224332

# చెరువులను సుందరీకరించి ప్రజలకు అందించేందుకు తగు కృషి చేస్తున్నాం...

## అన్ని చెరువులను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దుతాం : పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ




64 చెరువులను అభివృద్ధి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకువస్తామని అన్నారు. చెరువుల సుందరీకరణతో స్వచ్ఛమైన వర్షపు జల సిరులను ఒడిసిపడుదామని , చెరువుల జలకళ తో గ్రామీణ వాతావరణం నెలకొల్పడమే ధ్యేయంగా పని చేస్తానని అన్నారు. చెరువులను కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని అన్నారు. ఈ కార్య క్రమంలో నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులు జైన్ నాయక్, నిలేష్ సింగ్, నిశాంక్ జోషి, హర్ష, తన్వీర్ షేక్, బ్లాక్ స్టోన్ గ్లోబల్ ఈ ఎస్ జి ప్రతినిధులు ఏరిక్, పారిస్, సిఎస్ఆర్ ఐటీ సంస్థ ప్రతినిధులు చైతన్య, రాము, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ గుర్నాథం చెరువు సుందరీకరణ లో భాగంగా నెక్సస్ సెలెక్ట్ మాల్స్ కంపెనీ వారి సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా మల్లిగవాడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా చేపట్టిన చెరువు పునర్జీవనం లో భాగంగా సుందరీకరణ, పునరుద్ధరణ పనులు పూర్తయిన సందర్భంగా చెరువును కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, లేక్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఆనంద్ మల్లిగ వాడ్, నెక్సస్ సెలెక్ట్ మాల్స్ ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని



# భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా సన్షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు

## వైద్య రంగంలో ఆధునిక టెక్నాలజీని మరింత అందుబాటులోకి తీసుకువస్తాం : డాక్టర్ ఏవి గురవారెడ్డి




హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : వైద్యరంగంలో ఆధునిక టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ కిమ్స్ గ్రూప్ అగ్రగామిగా ముందుకు సాగుతోందని కిమ్స్ గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బి.భాస్కర్ రావు తెలిపారు. కిమ్స్ సన్ షైన్ లో భాగమైన సన్షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ కు జాయింట్ రీప్లేస్మెంట్ భాగంలో భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును అందుకోవడం సంతోషంగా ఉందని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ ఎ.వి. గురవారెడ్డి తెలిపారు. బుధవారం బేగంపేటలోని కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రపంచవ్యాప్తంగా మెడికల్ పరికరాలను అందజేస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన స్ట్రైకర్ కంపనీ మ్యాకో రోబోతో (రోబోటిక్ అసిస్టెడ్) జాయింట్ రీప్లేస్మెంట్ సర్జరీలు పదివేలకు పైగా శస్త్రచికిత్సలను నిర్వహించడం, హాస్పిటాలిటీ, రీసెర్చ్ పేపర్లు అందజేయడం వంటి విషయాలను పరిగణలోకి తీసుకొని సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ కు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డును అందజేసినట్లు స్ట్రైకర్ ఇండియా వైస్ ప్రసిడెంట్, జనరల్ మేనేజర్ అమన్ రిషి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ గురవారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన స్ట్రైకర్ కంపెనీ వారు సన్షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ కు సెంటర్ ఆప్ ఎక్సలెన్స్ అవార్డును అందజేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ సెంటర్లో చేసిన మోకాలు, హిప్ సర్జరీలు, హాస్పిటాలిటీ, టీం వర్క్, రీసెర్చ్ పబ్లికేషన్ల ఆధారంగా దేశంలోనే కిమ్స్ సన్షైన్ హాస్పిటల్ కు ఈ అవార్డును మొట్టమొదటి సారిగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడం తెలుగు రాష్ట్రాలకే కాదు హైదరాబాద్ కు గర్వకారణంగా పేర్కొన్నారు. ప్రపంచంలో ఇండియా హెల్త్ టూరిజంలో ముందుకు దూసుకువెళ్తుందని, అందులో హైదరాబాద్ మరింత ముందుండటం గొప్ప విషయంగా తెలిపారు. విదేశాల నుంచి వచ్చే వారికి మోకాలు మార్పిడి శస్త్రచికిత్సలు బాంబే వంటి నగరాల్లో పది లక్షల వరకు ఖర్చువుతుంటే, హైదరాబాద్ లో మనం నాలుగు లక్షల్లోపే చేస్తున్నామన్నారు. ఈ అవార్డు అందుకోవడంతో మరింత బాధ్యత పెరిగిందని, రీసెర్చ్ మరింత ముందుకు వెళ్లడంతో పాటు పేషెంట్స్ కు మరింత ఖచ్చితమైన, నాణ్యమైన వైద్యసేవలను అందిస్తామని తెలిపారు. స్ట్రైకర్ కంపెనీతో ఉన్న అనుబంధంతో మునుముందు టెక్నాలజీని మరింత అందుబాటు ధరల్లో ఉండే విధంగా తీసుకువస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రోబోటిక్ అసిస్టెంట్ శస్త్రచికిత్సల వల్ల కలిగే ప్రయోజనాలను డాక్టర్ ఆదర్శ్, డాక్టర్ కుషాల్ లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ల ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ ఆదర్శ్ అన్నపరెడ్డి, సన్ షైన్ బోన్ అండ్ జాయింట్ ఇనిస్టిట్యూట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ కుషాల్, డాక్టర్ దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కొంపల్లి మేజర్ న్యూస్ : కాలనీ అభివృద్ధిలో నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని, కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. బుధవారం 128 చింతల్ డివిజన్ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ సభ్యులు కలిసి కట్టుగా ఉంటూ కాలనీలోని సమస్యలను పరిష్కరించుకుంటూ కాలనీ ప్రగతి వైపుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రషీదా మహమ్మద్ రఫీ, నూతన అధ్యక్షులు నరేందర్ గౌడ్, కార్యదర్శి ప్రతాప్ రెడ్డి, బిసు వెంకటేష్, రామకృష్ణ, వెంకట్ రెడ్డి, శ్రీధర్, నాగభూషణం, శివ పాటిల్,



నర్సింహా, కృష్ణ రెడ్డి, ముప్పిడి నర్సింహా, మల్లేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## లాడ్జ్ -హోటల్ యాజమాన్యాలు-మేనేజర్లతో ప్రత్యేక సమావేశం

### నిర్వహించిన నార్త్ జోన్ డి.సి.పి. రశ్మి పెరుమాల్




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నగర పోలీస్ కమీషనర్ వి.సి. సజ్జనర్ ఆదేశాలమేరకు బుధవారం నార్త్ జోన్ డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ పర్యవేక్షణలో గోపాలపురం డివిజన్లోనున్న లాడ్జ్,హోటల్ యాజమాన్యాలు,మేనేజర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.సి.పి. ఎస్. రాశ్మి పెరుమల్ వారినుద్దేశించి మాట్లాడుతూ యాజమన్యాలు,మేనేజర్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని,భద్రతా ప్రమాణాలను పూర్తిగా పాటించాలని,లాడ్జ్కు వచ్చిన సందర్శికులకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రతి రోజు సంబంధిత పోలీస్ స్టేషన్లో వివరాలను అందజేయాలన్నారు. తప్పని సరిగ్గా యాజమాన్యాలు సి.సి.కెమెరాలను ఏర్పాటు చేసుకుని ప్రజల భద్రత,రక్షణకు తగిన దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ సమావేశంలో గోపాలపురం డివిజన్ ఏ.సి.పి. సుబ్బయ్య,ఇన్స్పెక్టర్,డి.ఐ.,ఎస్.ఐ.లు,,హోటల్,లాడ్జ్ యాజమాన్యాలు,మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడిపిన కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారం, ఓటింగ్ కార్యక్రమాలు విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ బుధవారం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, విశ్రాంతిగా గడిపారు. తీవ్ర రాజకీయ హోరాహోరీ, విస్తృత పర్యటనలు, ఇంటింటి ప్రచారాల తర్వాత, బుధవారం ఆయన తన పిల్లలతో, కుటుంబ సభ్యులతో సమయం గడుపుతూ సంతోషాన్ని పంచుకున్నారు. నవీన్ యాదవ్ కుటుంబ స్నేహపూర్వక వాతావరణంలో ఆత్మీయంగా మెలగుతూ, పిల్లలతో ఆడిపాడుతూ ఎన్నికల ఒత్తిడిని దూరం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు కూడా ఎన్నికల సమయంలో ఆయనకు అండగా నిలిచినట్లు, విజయం సాధిస్తే ప్రజా సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగుతామని ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్లో నవీన్ యాదవ్ %-% సేవా పంథాలో మరో అడుగు వేసేందుకు సిద్ధం.

సూర్య
విలేకరులు కావలెను
కావలసిన సెంటర్లు
ఉప్పల్, నాచారం, మల్లాపూర్, కాప్రా
ఆసక్తి గల అభ్యర్థులు
సిటీ ఇన్ఛార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్
9494662279
నంబర్ను సంప్రదించగలరు.
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar, Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road, Madhapur, Hyderabad - 500 072